



2లో

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా - ఒకరు మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 10 బుధవారం సంపుటి : 28 సంచిక : 07

# వెలుగొండ ప్రాజెక్టుకు వెంటనే రూ.1800 కోట్లు విడుదల చేయాలి

### - బీజేపీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల



అగ్ని న్యూస్,మార్కాపురం: వెలుగొండ ప్రాజెక్టుకు వెంటనే 1800 కోట్లు విడుదల చేయాలని,వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు వెలుగొండ ప్రాజెక్టు కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శిరసనగండ్ల మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కాలువకు ప్రాజెక్టు ఉద్యమకారుడు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బాదం రాములు పేరు పెట్టాలి అని కోరారు. ప్రాజెక్టు నిర్వాసిత ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం చేయాలని,వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేశాకే ఎన్నికలకు వెళ్తామని మాట ఇచ్చి ఈరోజువెలుగొండ ప్రాజెక్టు ప్రాంత ప్రజలను మోసంచేశారని సిఎం జగన్ మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు.వెలుగొండ ప్రాజెక్టు వల్ల ప్రకాశం జిల్లా, కడప జిల్లా, నెల్లూరు జిల్లా ప్రజలకు తాగునీరు,సాగునీరు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని,లేకపోతే వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నెల చివరలో వెలుగొండ ప్రాజెక్టుకు పాదయాత్ర చేపడతామనిహెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు శాసనాల సరోజినీ ,జిల్లా ఉపాధ్యక్షులు గ్రందే సత్యనారాయణ, రాయపాటి అజయ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్య ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ సింగా ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, జిల్లా మాజీ కోశాధికారి బాదం మనోహర్,గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ గుమ్మా రామయ్య యాదవ్ ,లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ రామయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్రకు 5 సంవత్సరాలు

### - వై ఎస్ ఆర్ చిత్రపటానికి నివాళి అర్పించిన జంకె



అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు

2లో

## మున్సిపల్ కార్మికులకు ఇంజనీరింగ్ వర్కర్స్ కి సంఘీభావం తెలిపిన జనసేన నేత కాశీనాథ్



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం నందు గత 14 రోజుల నుండి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీరింగ్ వర్కర్స్ తమ యొక్క డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన ధర్నాకి

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
10 బుధవారం,జనవరి 2024

## మండల స్థాయి పోటీల ప్రారంభం



అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ పరిధిలో ఏర్పాటు చేసిన మొదటి విడత సచివాలయాల స్థాయి ఆటలు పోటీలు పూర్తి చేసిన సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు.బుధవారం నుండి నిర్వహించనున్న మండల స్థాయి ఆటల పోటీలు కమిషనర్ డి రవీంద్ర ప్రారంభించారు. క్రీడాకారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు,వార్డు సచివాలయ సిబ్బంది పురపాలక సంఘ కార్యాలయ సిబ్బందితో ఎంపీడీవో కార్యాలయం నుండి కోర్టు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆడదాం కార్యక్రమంలో భాగంగా నేటి నుండి ఎస్ వి కే పి కాలేజీ గ్రౌండ్ లో క్రికెట్, జిల్లా పరిషత్ ఉన్నత హై స్కూల్ లో ఖో ఖో కబడ్డీ, వాలీబాల్,ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జనవరి 10 నుండి 12 వరకు క్వార్టర్ ఫైనల్, 17 నుండి 19 వరకు సెమీ ఫైనల్స్, 20 న ఫైనల్స్ నిర్వహించబడునని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోకమిషనర్ తో పాటు డి ఈ ఈ షేక్ సుభాని,మేనేజర్ శ్రీనివాస్, రెవిన్యూ అధికారి బివి రంగారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కే వి పాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



అగ్ని న్యూస్,పొదిలి:మండలంలోని కాటూరి వారి పాలెం బీసీ కాలనీ లో మంగళవారం కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి మండలం యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో బల్లిపల్లి నారాయణ, దర్శి సాయి తదితరులు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. బాబు షూరిటీ కరపత్రాలను పంపిణీ చేసి పథకాలను వివరించారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ ని ఆదరించాలని కోరారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

# ప్రమాదవశాత్తు ఆటో బోల్తా - ఒకరు మృతి

అగ్ని న్యూస్,పొదిలి: మర్రిపూడి మండలం అగ్రహారం వద్ద గేదెలతో పొదిలి నుండి ఒంగోలు వైపు వెళ్తున్న అప్పి ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. మృతుడు చీరాల ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా గుర్తించారు. కనిగిరి ప్రాంతం నుంచి గేదెలను కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాదయాత్రకు 5 సంవత్సరాలు

జంకె వెంకటరెడ్డి నివాళులు అర్పించారు. మంగళవారం జంకె స్వగృహంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యల్ని తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించిన నాయకులు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు పట్టం కట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య,ఎస్ సాంబిరెడ్డి,పంబి వెంకటరెడ్డి, సయ్యద్ మొహిద్దిన్,మందటి మహేష్ రెడ్డి,గురవయ్య, చదలవాడ లక్ష్మీ రెడ్డి, చంద్రారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఇంజనీరింగ్ వర్కర్స్ కి సంఘీభావం తెలిపిన జనసేన నేత కాశీనాథ్

జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల, ఇంజనీరింగ్ వర్కర్స్ యొక్క న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీనివాసులు, మార్కాపురం పట్టణ నాయకులు పిన్నేబోయిన శ్రీనివాసులు, విజయరావు నరసింహ, బొందిలి కాశీరామ్ సింగ్, పిచ్చయ్య, ఫణిగుంటు మోషే, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్, కంభం: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల జెసిఎస్ కన్వీనర్ మున్నా (డిష్), తురిమెళ్ల మెడికల్ ఆఫీసర్ షేక్ అత్తార్ రసూల్ లు తెలిపారు.ఎర్రబాలెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ప్రారంభించారు.ముఖ్య అతిథిగా మండల జెసిఎస్ కన్వీనర్ మున్నా (డిష్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ షేక్ అత్తార్ రసూల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించడంతో పాటు గా ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ఉన్న ఆస్పత్రులలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామనీ ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంఈఓ,అధికారులు, సచివాలయ సిబ్బందులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఉన్నత వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### - జడ్పీటీసీ వెంకటనాయుడు



అగ్ని న్యూస్,కొమరోలు: ప్రతి ఒక్కరికి ఉన్నత వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని జడ్పిటిసి సారె వెంకట నాయుడు తెలిపారు.మండలంలోని అల్లినగరం పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష పేస్-2 కార్యక్రమాన్ని కొమరోలు జడ్ పి టీ సి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వ వాట్లాడుతూ జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించడమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉన్నత వైద్యం అందాలనే ఆకాంక్షతో ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరోలు ఎంపీడీవో నరసయ్య, డాక్టర్ చైతన్య దీపక్, సర్పంచ్ బంగారు రత్నాలు, వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం, ఎంపిటిసి జాజం వెంకటరమణ, కొమరోలు ఎంపీటీసీ సుభాని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ జయప్రదం చేయండి



అగ్ని న్యూస్,మార్కాపురం: విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని 16 వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబీ కోరారు. మంగళవారం 10వ సచివాలయంలో సావాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ మహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది నాసర్ వలి, రమేష్, జయ కమల, నారాయణ, ఆదినారాయణ, శివ కృష్ణా రెడ్డి, వర్రా వెంకటేశ్వర్లు, వాలంటీర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్ లో సంక్రాంతి వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక వాసవి విద్యానికేతన్ లో సంక్రాంతి వేడుకలు మంగళవారం డైరెక్టర్,ప్రిన్సిపాల్ కే రంగయ్య, ఏ ఓ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అష్టలక్ష్మి ఆహ్వానంతో చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వచనంతో మొదలు హరిదాసుల సందడులు, భట్రాజుల దీవెన, సోదెమ్మల సోది, కోయ దొరల అల్లర్లు , ఇంకా ఎన్నెన్నో కార్యక్రమాలతో ప్రాంగణం సంబరాలతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యురాలు గోళ్ల వరలక్ష్మి, వక్కలగడ్డ రాధిక, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ దంపతులు, చాటకొండ రాధ ముఖ్య అతిథులుగా విచ్చేసి పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. పిల్లలు కోలాటాలతో సందడి చేసి, నృత్య ప్రదర్శనలతో అలరించారు. భోగి మంటలు వేసి వాటి చుట్టూ తిరుగుతూ నృత్యం చేసి ఆనందింప చేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాలను తిలకించి ఆనందించారు. విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జగన్ ప్రజా సంకల్పయాత్ర ఐదేళ్లు పూర్తి వేడుకలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు లో సర్పంచి దుగ్గేం చెన్నమ్మ అధ్యక్షతన పెద్దారవీడు మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నేటికి ఐదేళ్లు కావడంతో ఈ సందర్భంగా పెద్దారవీడు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి వర్యులు రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అల్లు వెంకటేశ్వర రెడ్డి.(డీలర్ )సచివాలయ కన్వీనర్ వెన్న కాశిరెడ్డి, పెద్దారవీడు యువజన విభాగ యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య. వెన్నా అల్లూరిరెడ్డి. దుగ్గెం భాస్కర్ (డీలర్) ఖాజా మొయిద్దీన్.వేశపోగు సల్మాన్రాజు.వేశపోగునాగయ్య. .పిచ్చయ్య. చెన్నయ్య. నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## 11 వ వార్డులో సామాజిక న్యాయ మహా శిల్పం



అగ్ని న్యూస్,మార్కాపురం: 11 వ బ్లాక్ ఎస్సీ, బీసీ కాలనీ లోని 6 వ సచివాలయంలో భారతరత్న డా బి. ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా అంబేద్కర్ ఫోటో కి పూల దండ వేసి నివాళులర్పించారు.సంతకాల సేకరణ కార్యక్రమంలో 11 వ బ్లాక్ ఇంచార్జీ ఉత్తమ్ కుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.



## టిడిపితోనే యువతికి భవిష్యత్తు

### - టిడిపి ఇన్చార్జ్ గూడూరి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:టిడిపితోనే యువతకు, పేదలకు సంక్షేమ పథకాలు సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు.మండలం లోని గురిజేపల్లి గ్రామంలోని ఎస్సి పాలెంలో 3వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారురాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, తోట మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.







# అంబేద్కర్ విగ్రహావిష్కరణ జయప్రదం చేద్దాం

అగ్ని న్యూస్, కంభం: భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత మన దేశానికి ఒక రాజ్యాంగం ఉండాలని అభిప్రాయంతో ఆ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ ఆవిష్కరణ త్వరలో విజయవాడలో మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడుతుందనీ అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బేస్తవారిపేట సచివాలయం వన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమములో ఎమ్మార్వో, బేస్తవారిపేట ఎస్సై, పాపాయి పల్లె ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



# అంబేద్కర్ విగ్రహ సంతకాల సేకరణ విజయవంతం

అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండల కేంద్రం పెద్దారవీడు లో సర్పంచి దుగ్గెం చెన్నమ్మ అధ్యక్షతన మంగళవారం బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవోరాజ్ కుమార్, తహసిల్దార్ వెంకటకృష్ణారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం సంతకల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచి నటువంటి వివిధ హక్కుల గురించి ఆయన తెలియజేశారు. దీంతోపాటుగా మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19న అమరావతిలో 125 అడుగులతో బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. మండల తాసిల్దార్ వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు ఎన్నో హక్కులను ఏర్పాటు చేసి రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు యువజన విభాగ యూత్ అధ్యక్షులు దినేష్. అల్లు వెంకటేశ్వర రెడ్డి( డీలర్) సచివాలయ కన్వీనర్ వెన్న కాశిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య. వెన్నా అల్లూరిరెడ్డి. సీసీ సత్తార్. టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బయ్య. ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ వెల్ఫేర్ నాగేశ్వరరెడ్డి. వేషపోగు సల్మాన్ రాజ్, చెన్నయ్య. పిచ్చయ్య. వేశపోగు నాగయ్య., సచివాలయ సిబ్బంది వాలంటీర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కమల స్కూల్ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు




అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక కమల కాన్సెప్ట్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పి పవన్ కుమార్, ప్రదనో పాధ్యాయులు యమ్. పి. పుల్లయ్య అధ్యక్షత వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్దులు హరిదాసు , జంగమ దేవర, రైతు వేషాలు, గోదా దేవి , గంగిరెద్దుల వారి వేషాలతో అందరినీ అలరించారు. తదనంతరం అన్నమయ్య సంకీర్తనలలోని గొబ్బిల్లమ్మ, గొబ్బిల్లు అనే పాటలు పాడి, నృత్యాలతో అలరించారు. తరువాత భాగంలో బొమ్మల కొలువు చక్కగా అమర్చి ముత్తైదులకు తాంబూలం ఇచ్చారు. అనంతరంచిన్నారులను కూర్చో బెట్టి భోగి పళ్ళు పోసి దీవించారు. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు



## టిడిపితోనే జనానికి భవిష్యత్తు - కందుల వసంతమ్మ



అగ్ని న్యూస్,మార్కాపురం: టిడిపితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అని కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతమ్మ తెలిపారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని 28 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను తెలుసుకుని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి,పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ రాణి, చెన్నలక్ష్మి, సునీత, నాలుగో వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన

## ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, కంభం:ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మంగళవారం కంభం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు.ముందుగా కార్యాలయ ఆవరణలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కాటమాల చెన్న కేశవులు,కమిటీ సభ్యులు,నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ బీ.వీ.రంగారావు,కందులాపురం సర్పంచ్ బత్తుల.రజని,ఎంపిడిఓ ప్రసాద్ బాబు,లయన్స్ క్లబ్ జిల్లా సభ్యులు ప్రసాద్,మాజీ ఎంపీటీసీ కటికెల భాస్కర్,కంభం సిఐ రాజేష్ కుమార్, బేస్తవారపేట ఎస్సై బి.నరసింహారావు, వైసీపీ నాయకులు,కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)